# ECHO OF HIS CALL

ECHO OF HIS CALL
REACHING NATIONS
SINCE 1969
1969 TO 2029

# ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

India's National Spiritual Newspaper

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXX YEAR OF OUR LORD JESUS CHRIST, 2025 NOVEMBER No. 12


## THE HOLY BIBLE

Please memorize this portion

**కీర్తనలు 96:7-13**

7. జనముల కుటుంబములారా, యెహోవాకు చెల్లించుడి మహిమబలములు యెహోవాకు చెల్లించుడి.

8. యెహోవా నామమునకు తగిన మహిమ ఆయనకు చెల్లించుడి నైవేద్యము తీసికొని ఆయన ఆవరణములలోనికి రండి.

9. పరిశుద్ధాలంకారములు ధరించుకొని యెహోవాకు నమస్కారముచేయుడి సర్వభూజనులారా, ఆయన సన్నిధిని వణకుడి.

10. యెహోవా రాజ్యము చేయుచున్నాడు లోకము కదలకుండ స్థిరపరచబడియున్నది న్యాయమునుబట్టి ఆయన జనములను పరిపాలన చేయును. ఈ వార్తను అన్యజనులలో ప్రకటించుడి.

11. యెహోవా వేంచేయుచున్నాడు ఆకాశము సంతోషించునుగాక భూమి ఆనందించునుగాక సముద్రమును దాని సంపూర్ణతయు ఘోషించునుగాక.

12. పొలమును దానియందుగల సర్వమును యెహోవా సన్నిధిని ప్రహర్షించునుగాక. వనవృక్షములన్నియు ఉత్సాహధ్వని చేయునుగాక.

13. భూజనులకు తీర్పు తీర్చుటకై యెహోవా వేంచేయుచున్నాడు న్యాయమునుబట్టి లోకమునకు తన విశ్వాస్యతను బట్టి జనములకు ఆయన తీర్పు తీర్చును.

## మీరు మేల్కొనియున్నారా లేక నిద్రించుచున్నారా?



సహోదరి. ఏంజెల్

పరలోకవిషయములలో ఆత్మ సంబంధమైన ప్రతి ఆశీర్వాదమును మనకు అనుగ్రహించిన ప్రభువు మరియు రక్షకుడు మరియు పునరుత్థానుడైన యేసుక్రీస్తు నామములో మీకు శుభములు తెలియజేయుచున్నాను. ఈ మాసపత్రిక ద్వారా మా ప్రతిధ్వనించు పిలుపు విస్తరింపబడిన కుటుంబముతో సంబంధము కలిగియుండుట అనేది ఎల్లప్పటికి సంతోషముగా ఉన్నది. క్రీస్తుయేసునందు మీ ఆత్మ వర్ధిల్లుచున్న ప్రకారముగా, మీ జీవితములోని అన్ని విషయములలో మీరు అభివృద్ధి చెందుతారనేది నా ప్రార్థన.

మనము 2025వ సంవత్సర ముగింపునకు సమీపించుచున్నాము. ఎంత త్వరగా ఈ సంవత్సరము గతించిపోయినది! మనం వెనక్కి తిరిగి చూసుకుంటే ఆలోచించడానికి చాలా ఉంది. ఫలభరితమైన మరియు ఆశీర్వాద సంవత్సరమును అనుభవించిన వారిని బట్టి నేను దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను, మరియు సవాళ్లను ఎదుర్కొన్న వారికొరకు నేను ప్రార్థించుచున్నాను!

కుటుంబముగా మాకు ప్రత్యేకముగా ఈ సంవత్సరము సవాలుగా ఉండెను. మా సహోదరుని కోల్పోయిన నష్టమును మేము అనుభవించాము-నా తల్లిదండ్రులకు ప్రియమైన కుమారుడు మరియు క్రీస్తు యొక్క నమ్మకమైన సేవకుడు. అయినప్పటికి, దీనియంతటిలో దేవుని కృప మాకు చాలినంతగా ఉండెను. మీ ప్రార్థనలకు మరియు ఈ కష్ట సమయములో మాతో నిలబడినందుకు నేను ఎంతగానో కృతజ్ఞురాలనై యున్నాను.

తరువాయి భాగము 3వ పేజిలో




ప్రతిధ్వనించు పిలుపు

**క్రిస్టియన్ యూట్యూబ్ ఛానెల్!**

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారితో కలిసి ప్రార్థించు అవకాశము !

5 నిమిషముల వర్తమానము మరియు ప్రార్థన!!

ఇంగ్లీషు, హిందీ, తమిళ్ మరియు తెలుగు

ప్రతి దినము- ఉదయము **2** గంటలకు.

తమిళ్ ఆదివారపు కార్యక్రమము- ఉదయము 8 : 30 నిమిషములకు.

★ Please Subscribe and Share ★

# ECHO OF HIS CALL - (Marching towards 60th year)



## from your dearly beloved brother...



### మా మిషన్ విధానము

అది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబడ్డులమైయున్నాము. ఇది అవసరమైన గడియయైయుం ఉన్నది.


HON. EDITOR-IN-CHIEF
Rev. Dr. Angeline S. Kumari, M.A., M.Sc., M.Ed.

EX MANAGING EDITOR
Pastor Alex Samson Sam, B.Th., M.Div.

GENERAL MANAGER
Bro. N. Prakasam, M.A., M.Sc.(C&P), PGDHRM, MBA.

ADMINISTRATION
Sis. Jesy Veena Sam
Adv. K. Puratchivendan, M.Com., C.A., B.L.
Dr. P.E.R. Premchand, M.Sc., M.A., M.Ed., Ph.D.
Dr. C.G.S. Baburao, B.Tech., M.Tech. (DM), Ph.D.
Dr. Rabinder Boaz, M.S. (CMC)

EDITORIAL BOARD
Dr. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Sis. Sajini Cherian
Rev. Dr. K.R. Rajasekaran
Rev. Dr. William Robert, Ph.D., DD, D.Lit.



EDITOR, PUBLISHER & PRINTER
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 98412 71858
95661 31858

E.MAIL
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in

WEBSITES
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.org

YOUTUBE CHANNEL
Echo of His Call


**యెహోవాకొరకు కనిపెట్టువారలారా, మీరందరు మనస్సున ధైర్యము వహించి నిబ్బరముగా నుండుడి. - కీర్తనలు 31:24.**

క్రీస్తునందు ప్రియులైన సహోదర మరియు సహోదరీమణులకు,



ఆశీర్వాద మార్గములో మమ్ములను నిరంతరము నడిపించుచున్న మన ప్రభువైన యేసుక్రీస్తు అమూల్యమైన నామమునకు మహిమ మరియు ఘనత కలుగునుగాక.

గత నెలలో, మేము అనేక సవాళ్లను ఎదుర్కొన్నాము - ముద్రణాయంత్రములతో టెక్నికల్ సమస్యలు, మా జత పనివారిమధ్య అనారోగ్య సమస్యలు, మరియు ముఖ్యమైన అవసరాలు-కొన్నిసార్లు అది పరిచర్యను నిదానపరుస్తున్నట్లుగా కనిపిస్తుంది. అయినప్పటికీ, తన బలమైన హస్తముచేత, దేవుడు తన మహిమకొరకు ప్రతి శ్రమను తనకు సాక్ష్యముగా మార్చుచున్నాడు. నేడు, మేము ఈ పనిని నూతనపరచబడిన ఆసక్తి మరియు నూతన ఉత్సాహముతో చేయుటకు ముందుకు సాగుచున్నాము.

నమ్మకముగా పనిచేయువారందరిమీద దేవుడు తన కార్యశక్తిని అనుగ్రహించులాగున మేము మీ ఆసక్తికరమైన ప్రార్థనలను కోరుకొనుచున్నాము. మా సమర్పణ కలిగిన సంఘ పరిచారకులు, ఫీల్డు పనివారు, ముద్రణా ఉద్యోగస్థులు, కార్యాలయ టీమ్, నెహెమ్యా బైబిల్ కళాశాల పనివారు, మరియు సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల యొక్క ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయేతరులు.

ప్రస్తుతము, మేము సమర్పణ కలిగిన పనివారి అవసరతను ఎదుర్కొనుచున్నాము, ఇది అనేక భాగాలలో ఆలస్యమునకు కారణమవుతుంది-మా సీనియర్ పాస్టర్స్ జీవిత చరిత్ర, రెసిడెన్షియల్ హిందీ నెహెమ్యా బైబిల్ కళాశాల, అనేక పరిపాలన బాధ్యతలు, మరియు అన్నిటికీ పైగా సంఘ అభివృద్ధి. పదవి విరమణ పొందిన ప్రభుత్వ అధికారులు మరియు సమర్పణ కలిగిన పూర్తికాల పరిచారకులు ఈ పరిచర్య భారమును పంచుకొనుటకు ముందుకు వచ్చుటకొరకు మీ ప్రార్థనలను కోరుకొనుచున్నాము.

ఈ సమయములలో, అనేక పరిచర్యలు దేవుని వాక్య సత్య పునాదులనుండి తప్పిపోవుచుండగా మరియు లోక మర్యాదలు మరియు వ్యవస్థలమీద ఆధారపడియుంటుండగా, ప్రభువు మాపై కనికరమును చూపును గాక, నూతనముగా తన ఆత్మను కుమ్మరించునుగాక మరియు తన మహిమకొరకు కలిసి పనిచేయుటకు మమ్ములను ఐక్యపరచునుగాక.

సాతాను దుర్గములకు వ్యతిరేకముగా మీకొరకు ఆత్మసంబంధమైన పోరాటము పోరాడుటములో ముందు నిలిచిన పరిచారకులు మరియు పరిచర్యలన్నిటిని ప్రార్థనలో ఎత్తిపట్టుకోవాలని మేము మిమ్ములను వేడుకొనుచున్నాము.

నిజముగా, దేవుడు దయాళుడు- ఎల్లప్పుడు! ఆమేన్.

క్రీస్తుయేసునందు, మీ సేవకుడు,

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్. E.mail : sam@echoofhiscall.org

Our Ministries: ◘ ECHO OF HIS CALL Monthly Magazines (16 languages) ◘ BIBLECOR - Postal Courses (3 languages) ◘ YouTube Ministry ◘ Online Courses ◘ Theological Correspondence Courses (2 languages) ◘ Church Planting ◘ Nehemiah Bible Colleges ◘ Gospel Printing Press ◘ Great Commission Partners ◘ St. Paul's Matriculation School ◘ Crusades ◘ Community Development

1వ పేజి తరువాయి భాగము

గతనెలలో, మన హృదయములను కాచుకొనుట యొక్క ప్రాధాన్యత గురించి మరియు దాని ద్వారా మనము పొందు ఆశీర్వాదములను గురించి నేను వ్రాశాను.



*God has placed us as watchmen over our families, our Churches, our cities, and our nations*

కాచుకొనుట అను పదమును నేను ధ్యానించుచున్నప్పుడు, ఆయన మనకు అనుగ్రహించిన వాటి పట్ల కావలివారుగా ఉండుటకు దేవుడు మనలో ప్రతి ఒక్కరిని ఏ విధముగా పిలిచాడు అని నాకు జ్ఞాపకము వచ్చినది. యెహెజ్కేలు 3:17 నందు మనము ఈ విధముగా చదువుదుము. నరపుత్రుడా, ఇశ్రాయేలీయులకు కావలిగా నేను నిన్ను నియమించియున్నాను.... దేవుడు మన కుటుంబములమీద, మన సంఘములమీద, మన పట్టణములమీద మరియు మన దేశముమీద మనలను కావలివారుగా నియమించాడు.

కావలివాడు నిశ్శబ్దముగా ఉండలేడు. లేఖనము సెలవిచ్చునదేమనగా, యెరూషలేమా, నీ ప్రాకారములమీద నేను కావలి వారిని ఉంచియున్నాను రేయైన పగలైన వారు మౌనముగా ఉండరు. యెహోవా జ్ఞాపకకర్తలారా, విశ్రమింపకుడి. యేసుక్రీస్తు త్వరగా వచ్చుచున్నాడు- మనము నిశ్శబ్దముగా ఉండకూడదు.

నమ్మదగిన కావలివాడు ఖచ్చితముగా మెలకువగా ఉండాలి- చూచుటకు, వినుటకు, మరియు అతి స్వల్పమైన ప్రమాద శబ్దాన్ని కూడా గుర్తించుటకు. మనము మెలకువగా ఉండుటకు, ఆత్మసంబంధముగా మేల్కొనియుండుటకు, మన ముందు సమస్య ఉన్నప్పుడు హెచ్చరిక చేయుటకు పిలువబడ్డాము. జాగ్రత్తగా ఉండుము! మెలకువగా ఉండుము! రాబోవుచున్న దాని విషయములో ఇతరులను సిద్ధము చేయుటకు నమ్మకముగా మనము హెచ్చరికను చేద్దాము.

యెహెజ్కేలు 33:6 మనలను హెచ్చరిక చేయునదేమనగా - మన బాకా ఊదుటలో మరియు ఇతరులను హెచ్చరించుటలో విఫలమైనట్లయితే... వారి ప్రాణమును గురించి విచారణ చేయుదును. యిర్మీయా 51:12 మనలను హెచ్చరించునదేమనగా కావలి బలము- చేయుడి కావలివారిని పెట్టుడి.

ఈ బాధ్యత కేవలము ఇతరులను హెచ్చరించుట కొరకు మాత్రమే కాదు-మన స్వంత జీవితములను కాచుకొనుటను గురించి కూడ ఇది వర్తిస్తుంది. దేవుని ప్రణాళిక మరియు ఉద్దేశము నుండి మనలను బయటకు తీసికొనువచ్చు లెక్కలేనన్ని పరధ్యానములు మరియు శోధనలు ఉన్నాయి. మనము మెలకువగా ఉండకపోతే, మనము సులువుగా పడిపోతాము. కావలి పురుషులముగా మరియు కావలి స్త్రీలుగా ఉండుటకు మనము పిలువబడ్డాము!

అయితే ఇక్కడ చాలా ప్రాముఖ్యమైన ప్రశ్న. కాచుటకు దేవుడు మనలను పిలిచియుండగా మనము నిజముగా కాచుకొనుచున్నామా?

నమ్మదగిన కావలివాని యొక్క కొన్ని ముఖ్య లక్షణాలు ఏవనగా మెలకువ, మేల్కొనియుండుట మరియు ఎరిగియుండుట.

మెలకువ అనగా చిన్న మార్పు లేక కదలికను కూడ గుర్తించుట.


ఎరిగియుండుట అనగా మనము కాచుచున్న భాగమును గురించి ఎరుగుట-దాని బలము, దాని బలహీన స్థలములు మరియు దానియొక్క సంభావ్య దుర్బలత్వములు.



*We must be alert or aware of what is happening around us*

మేల్కొనియుండుట అనునది అన్నింటికంటె ప్రాముఖ్యమైనది కాబోలు, మనము మేల్కొనియుండకపోతే, మనము మెలకువగా లేక మన చుట్టు ఏమి జరుగుచున్నదో తెలియని స్థితిలో ఉంటాము.

ఈ చివరి దినములలో, ఆత్మసంబంధముగా మేల్కొని, ఎరిగి మరియు మెలకువగా ఉండుటకు దేవుడు పిలుచుచున్నాడు.



## 1. అయితే నిద్రించుచున్నవారు?

యేసుక్రీస్తు మత్తయి సువార్త 13:15నందు మనకు జవాబును అనుగ్రహించాడు.





## అత్యంత ప్రాముఖ్యమైన గమనిక!

భవిష్యత్తులో ప్రతిధ్వనించు పిలుపు తపాలా పంపకములో అనివార్యమైన అంతరాయములు కలుగవచ్చును. ఎటువంటి అంతరాయము కలుగకుండ ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను నిరంతరము పొందుకొనుటకు మీరు కోరుకున్నట్లయితే, దయచేసి మీ పేరు, చిరునామా, ఈ-మెయిల్ మరియు వాట్సాప్ నంబర్ అను మొదలగువాటిని ఉత్తరము, ఈ- మెయిల్, ఫోన్ కాల్ లేక యస్ యమ్ యస్ లేక వాట్సాప్ వర్తమానము ద్వారా వెంటనే పంపించుము.

మీ సహకారము మీకు చక్కగా సేవచేయడానికి సహాయపడుతుంది!

మా చిరునామా :


ప్రతిధ్వనించు పిలుపు
10, మహమ్మద్ అబ్దుల్లా రెండవ వీధి, పేపాక్, చెన్నై- 600 005, ఇండియా
సెల్: ( + 91) 98412 71858/ 98410 71858 E.mail: sam@echoofhiscall.org

వారి హృదయము క్రొవ్వినది, వారి చెవులు వినుటకు మందములైనవి, వారు తమ కన్నులు మూసికొని-యున్నారు.

ఇతర మాటల్లో, ఈ ప్రజల హృదయాలు మందములైనవి. వారు ప్రేమ, నిరీక్షణ మరియు నీతి అను వర్తమానమును విన్నారు- అయినప్పటికి వారు వారి మార్గములను మార్చుకొనుటకు తిరస్కరించుచున్నారు. ద అంప్లిఫైడ్ బైబిల్ సెలవిచ్చునదేమనగా, వారు వారి కన్నులను గట్టిగా మూసికొనియున్నారు. వారు చూచుటకు ఇష్టపడుట లేదు.

యేసుక్రీస్తు అటువంటి ప్రజలను ఈ విధముగా వర్ణించారు... వారు నన్ను పెదవులతో ఘనపరచుదురు, అయితే వారి హృదయములు నాకు దూరముగా ఉన్నాయి.




*Our hearts must to hear God's voice*

దేవుని స్వరమును వినుటకు మన హృదయములు ఇష్టపడకపోయినట్లయితే, మనము ఆత్మసంబంధముగా నిద్రించుచున్నాము. దేవుడు సెలవిచ్చుచున్నది మనము వినకపోతే, మనము దేవుని సంగతులను చూడక పోతే, మనము ఆత్మసంబంధముగా నిద్రించుచున్నాము - దుర్బలము.

## 2. మనము నిద్రించుచున్నట్లయితే ఏమి అవుతుంది?

మత్తయి 13వ అధ్యాయములో, తన పొలములో మంచి విత్తనములు విత్తి దానిని తన సేవకులకు అప్పగించిన యజమానిని గురించిన శక్తివంతమైన ఉపమానము ఉన్నది. అయితే దాసులు



*While the watchmen slept, the enemy came quietly, sowed weeds among the wheat*

నిద్రించుచుండగా, శత్రువు నిశ్శబ్దముగా వచ్చి, గోధుమల మధ్యలో గురుగులను నాటి ఎవరు గమనించకమునుపే అక్కడ నుండి వెళ్లిపోయాడు. తరువాత మొక్కలు పెరుగుట ప్రారంభమైనప్పుడు, పనివారు గోధుమలు మరియు గురుగులు కలిసి పెరగడము చూచారు.

మనుష్యులు నిద్రించుచుండగా, అతని శత్రువు వచ్చి గోధుమల మధ్యను గురుగులు విత్తిపోయెను- మత్తయి 13:25.

## 3. నిద్రించుచుండగా శత్రువు వచ్చెను!

ఈ వచనముమీద లోతుగా మనము ధ్యానము చేద్దాము. మనుష్యులు నిద్రించుచుండగా, శత్రువు వచ్చెను!

రాత్రి సమయములో ఎవరు ప్రవేశించారు? శత్రువు

కావలివారుగా, మనము మెలకువగా మరియు జాగ్రత్తగా ఉండుటకు పిలువబడ్డాము. ఆత్మసంబంధ-ముగా మనము నిద్రించుచున్నట్లయితే, మనము ఎరుగని స్థితిలో ఉండిపోతాము మరియు కావలికాయని మన స్థితులను శత్రువుగా అవకాశముగా తీసుకుంటాడు.

## అందుకోసమే లేఖనము మనలను మాటిమాటికి హెచ్చరిస్తుంది.

మెలకువగా ఉండి ప్రార్థించుము...

మత్తయి 26:41

అబద్ధ ప్రవక్తల విషయమై జాగ్రత్తగా ఉండుడి...

మత్తయి 7:15.

... ఏవిధమైన లోభమునకు ఎడమియ్యక జాగ్రత్తపడుడి... లూకా 12:15

ప్రార్థనయందు నిలుకడగా ఉండి కృతజ్ఞతగలవారై దానియందు మెలకువగా ఉండుడి.

- కొలొస్సయి 4:2

మెలకువగా ఉండుడి...

మత్తయి 24:42

ఈవచనములన్నియు మేల్కొనియుండుట మరియు జాగ్రత్తగా ఉండుట యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెబుచున్నాయి. అయినప్పటికి ఈ ఉపమానములో, దాసులు నిద్రించారు-ఆ సమయములోనే శత్రువు వారిని దర్శించాడు.

ప్రియమైన స్నేహితులారా, మనము అజాగ్ర-త్తగా ఉన్నప్పుడు, పరధ్యానములో ఉన్నప్పుడు లేక ఆత్మ సంబంధముగా నిద్రించుచున్నప్పుడు శత్రువు దాడి చేయుటకు ప్రయత్నించును. వాడు గర్జించు సింహము-లాగా తిరుగుతాడు, సరైన సమయము కోసము ఎదురుచూస్తాడు, మనము పడిపోయేటట్లు చేయుటకు మరియు మనలను క్రిందికి పడగొట్టుటకు వెదకుచు ఉంటాడు. అందుకే మనము జాగ్రత్తగా నిలిచియుండాలి.



*Maintaining a close and consistent walk with Him*

దేవుని స్వరమునకు ఏ విధముగా మనము ఆత్మసంబంధముగా మేల్కొని మరియు గ్రహించులాగున ఉండగలము? ఆయనతో స్థిరముగా నడుచుట మరియు అన్యోన్యతను కలిగియుండుట ద్వారా. ప్రభువుతో మన సంబంధము కొంత కాలమునకు లేక హృదయ-పూర్వకముగా లేకపోయినట్లయితే, మన కుటుంబములు, మన సంఘములు, మన పట్టణములు లేక మన దేశములను మనము కాపాడుకోలేము.

తరువాయి భాగము 6వ పేజిలో

GREAT COMMISSION PARTNERS
ECHO OF HIS CALL MINISTRIES SINCE 1969

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు



భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుటకు (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుటకు (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

## నవంబర్ 19 2025 నుండి 2025 డిశంబర్ 18 వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## ✝ వీటివిషయమై దేవుని స్తుతించుడి.....

నవంబర్ 19. మా పలురకములైన పరిచర్యలను కాపాడుటలో దేవుని ఆశీర్వాదమును బట్టి

నవంబర్ 20. మాయెడల దేవుని ఎడతెగని అప్యాయత మరియు ప్రేమను బట్టి.

నవంబర్ 21. మా స్వంత ముద్రణాయంత్రములో 16 భాషలలో మా మాసపత్రికను ముద్రించి, ప్రచురించి వాటిని మిషన్ ఫీల్డులకు పంపించుటలో మమ్ములను బలపరుస్తున్నందుకు.

నవంబర్ 22. గడచిన నెలయంతయు తన కృపచేత దేవుడు నడిపించినందుకు.

నవంబర్ 23. మా ఫీల్డు మిషనరీలు మరియు వారి కుటుంబములమీద దేవుడు తన ఆశీర్వాదములను కుమ్మరించినందుకు.

నవంబర్ 24. మా ప్రధాన సంఘమునకు నూతన విశ్వాసులను చేర్చుచున్నందుకు.

నవంబర్ 25. మా ఉద్యోగస్థులు మరియు వారి కుటుంబములమీద దేవుని ఆశీర్వాదములను బట్టి.

నవంబర్ 26. మా సీనియర్ పాస్టర్ మరియు పలురకములైన పరిచర్యల ద్వారా సువార్తను వ్యాపింపజేయుటలో వారి సమర్పణను బట్టి

నవంబర్ 27. ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యల ప్రతి చర్య విషయములో దేవుని నడుపుదల మరియు ఆశీర్వాదములను బట్టి

నవంబర్ 28. మా ప్రధాన కార్యాలయము మరియు దాని శాఖలలో సండేస్కూళ్లను ఎక్కువమంది పిల్లలతో ఆశీర్వదించినందుకు.

నవంబర్ 29. మా యూట్యూబ్ పరిచర్య ద్వారా సువార్త అందని ప్రదేశములకు సువార్తను వ్యాపింపజేయుటలో మాకు సహాయము చేయుచున్నందుకు.

నవంబర్ 30. మా ప్రార్థన భాగస్వాములు, సబ్‌స్క్రైబింగ్ భాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, గ్రేట్ కమీషన్ భాగస్వాములు, మరియు వారి కుటుంబములు.

డిశంబర్ 01. మా ఉపసంపాదకులు మరియు కో- ఆర్డినేటర్లు మరియు వారి కుటుంబములమీద దేవుని ఆశీర్వాదములనుబట్టి.

డిశంబర్ 02. మా వైద్యశాల పరిచర్యలో దేవుని ఆశ్చర్యకార్యములను బట్టి.

డిశంబర్ 03. ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక పరిచర్యకు నమ్మకముగా సహాయము చేసే సమర్పణ కలిగిన ఉపసంపాదకులను బట్టి.

## ✝ వీటి కొరకు ప్రార్థించుము.....

డిశంబర్ 04. యౌవనస్థుల మరియు కిడ్‌కేర్ పరిచర్య కొరకు మా గ్లోబల్ విజన్ నందు అనేకులు ప్రవేశించులాగున, యౌవనులు మరియు ఈ తరము యొక్క పిల్లల కొరకు విజ్ఞాపన చేయుట కొరకు.

డిశంబర్ 05. మా యూట్యూబ్ మీడియా పరిచర్య ద్వారా లెక్కలేని ఆత్మల రక్షణ కొరకు.

డిశంబర్ 06. మా ప్రధాన సంఘము మరియు దాని శాఖలలో విశ్వాసులకు మంచి ఆరోగ్యము మరియు దైవిక కాపుదల కొరకు.

డిశంబర్ 07. ప్రపంచమంతట అన్ని క్రైస్తవ పరిచర్యలలో ఒక గొప్ప ఉజ్జీవము వచ్చునట్లు.

డిశంబర్ 08. మా సీనియర్ పాస్టర్, యస్. శ్యామ్ సెల్వ రాజ్, మరియు వారి కుటుంబ సభ్యులను సమస్త కీడులనుండి కాపాడునట్లు.

డిశంబర్ 09. మా పరిచర్యల విస్తరణ మరియు ప్రపంచమంతట సువార్త వ్యాపించుటకొరకు.

డిశంబర్ 10. అన్ని విశ్వాసముల మధ్య ఐక్యత మరియు సమాధానము కలిగియుండునట్లు.

డిశంబర్ 11. ప్రపంచమంతట తుపానులు మరియు భూకంపములవంటి ప్రకృతి వైపరీత్యాలు నిలిపివేయబడునట్లు.

డిశంబర్ 12. ప్రపంచమంతట ఉన్న యౌవనులు మరియు పెద్దలలో ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచన నిర్మూలించబడునట్లు.

డిశంబర్ 13. సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల మరియు నెహెమ్యా బైబిల్ కళాశాలల ఉద్యోగులు మరియు విద్యార్థుల యొక్క దైవిక కాపుదల కొరకు.

డిశంబర్ 14. ప్రపంచమంతట ఉన్న పాస్టర్లు మరియు మిషనరీలమీద దేవుని కాపుదల కొరకు.

డిశంబర్ 15. మా ప్రధాన సంఘము మరియు శాఖ సంఘ సభ్యుల ఆత్మీయ మరియు శారీరక క్షేమము కొరకు.

డిశంబర్ 16. మా సంస్థకు సరియైన మరియు సమర్పణ కలిగిన ఉద్యోగులను భర్తీచేసుకొనుట కొరకు.

డిశంబర్ 17. మా ఉద్యోగులు, ముద్రణా టీమ్ అను మొదలగువారిని వారి పని సమయములో క్షేమముగా మరియు ఆరోగ్యముగా ఉంచుటలో దేవుని హస్తము వారిని కాపాడుటకొరకు.

డిశంబర్ 18. అన్ని దేశాల మధ్య ఐక్యత మరియు సమాధానము కొరకు.

4వ పేజి తరువాయి భాగము

## 4. మధ్యలో అను పదము!

ఈ వాక్య భాగములో మరొక అద్భుతమైన వివరము ఏమనగా మధ్యలో అను పదము. సాతాను గురుగులను ఎక్కడ విత్తినది? దూరము కాదు, మరొక పొలములో కాదు, అయితే మంచి గోధుమల మధ్యలోనే. ఎప్పుడు మరియు ఎక్కడ తన గురుగులను విత్తాలో శత్రువుకు ఖచ్చితముగా తెలుసు-దేవుడు ఎక్కడ నాటాడో సరిగ్గా వాటి మధ్యలోనే, మరియు అభివృద్ధి చెందు కాలములోనే.

ఉపమానములోని విత్తువాని శత్రువు వలె సాతాను తన కార్యమును చేయుటకు సరియైన సమయము కొరకు ఎదురుచూచుచుండెను అని నేను విశ్వసించాను. విత్తనములమధ్య గురుగులు పెరిగి, వాటిలోని జీవమును తీసివేయడము మనము తరచుగా చూస్తున్నాము. గురుగులు పోషణను హరిస్తాయి, అభివృద్ధికి ఆటంకము కలిగిస్తాయి, మరియు ఆరోగ్యకరమైన మొక్కలను నాశనము చేస్తాయి. అవి అడవి అగ్నివలె వేగముగా వ్యాప్తి చెందుతాయి.




*Thief steals our joy, peace and health*

అదే విధముగా, మన జీవితములో కూడ మనము గురుగులను కనుగొందుము-కుటుంబ సభ్యులు, సంఘ సభ్యులు, స్నేహితులు మరియు పరిచర్య భాగస్థుల మధ్యలో కూడ. ఈ గురుగులు మన సంతోషమును, సమాధానమును మరియు ఆరోగ్యమును దొంగిలించుటకు ప్రయత్నము చేస్తాయి. మరియు అవి అబద్ధములు మరియు మోసము ద్వారా సంబంధములను పాడుచేస్తాయి. అందుకోసమే సాతాను తంత్రములను మరియు ఆలోచనలను గుర్తించు ఆత్మను కలిగి-యుండుట అవసరము.

మళ్ళీ మళ్ళీ, యేసుక్రీస్తు ప్రజలతో ఉన్నప్పుడు, ఆయన వారి ఆలోచనలను లేక వారి చెడు ఆలోచనలను ఎరిగినట్లుగా లేఖనము సెలవిచ్చుచున్నది.



*Be as shrewd as snakes and as innocent as doves*

కావలివారముగా, మన చుట్టు ఉన్నవారిపట్ల మనము జాగ్రత్తగా ఉండవలసిన అవసరము ఉన్నది, యేసుక్రీస్తు ఈ విధముగా హెచ్చరించాడు, ఇదిగో తోడేళ్లమధ్యను గొఱ్ఱెలను పంపినట్టు నేను మిమ్మును పంపుచున్నాను గనుక పాములవలె వివేకులును పావురములవలె నిష్కపటులునై యుండుడి (మత్తయి 10:16).

పరిశుద్ధాత్మ మనలను సర్వసత్యములోనికి నడిపిస్తుంది. కాబట్టి ఆయన సన్నిధి మనలో ఉండుట మరియు మనలను నడిపించుటకు ఆయన మీద ఆధారపడుట అనేది చాలా ప్రాముఖ్యము. మంచి మనుష్యుల మధ్యలో చెడు ఆలోచనలు కలిగినవారు ఎల్లప్పుడు ఉంటారు అనేది మనము ఖచ్చితముగా గ్రహించవలయును-తరచుగా వారికి దూరముగా ఉండుమని చెప్పుట సులువు కాదు. అనేకసార్లు, దయగల, శ్రద్ధ తీసుకొను మరియు కనికరముగలవారే అటువంటి ప్రజలచేత గాయములకు గురిఅవుతారు. అందుకోసమే మనము మెలకువగా ఉండాలి. మోసపోకుడి. మిమ్మును మలకనగా చూచు అవకాశ-మును మీరు ఎవరికిని ఇవ్వవద్దు.

## 5. వాటిని పెరగనిమ్ము!

ఉపమానములో ఒక అద్భుతమైన వివరణ ఏమనగా గోధుమలు మరియు గురుగులు ఒకే విధముగా కనిపిస్తాయి. 13:26వ వచనములో మనము ఈ విధముగా చదువుదుము- గోధుమలు మరియు గురుగులు కలసి పెరగడము ప్రారంభము చేశాయి, ఒకే సమయములో కనిపించి దాదాపు ఒకే లాగా కనిపిస్తున్నాయి. బైబిల్ పండితులు వివరించునదేమనగా ఈ ప్రత్యేక గురుగు డార్నెల్‌గా పిలువబడినది- చాలా దగ్గరగా గోధుమను పోలిన మొక్కగా ఉంటుంది. రెండింటిని గుర్తించక పోవడము అనేది చాలా సులువు.

దాసులు తొందరగా గుర్తై, యజమానుడి దగ్గరకు వెళ్లి ఈ విధముగా అడిగారు: ... అయ్యా, నీవు నీ పొలములో మంచి విత్తనము విత్తితివిగదా, అందులో గురుగులెక్కడనుండి వచ్చినవని అడిగిరి? మత్తయి 13:27. నిద్రించుచున్న సేవకులు గురుగులు ఎక్కడనుండి వచ్చాయని ఆశ్చర్యపోయారు. ఇది తెలిసిన ప్రశ్నలాగానే లేదు? నా జీవితములో ఇది ఎందుకు సంభవించినది అని? ఇది ఎక్కడ నుండి వచ్చినది అని ఎన్నిసార్లు మనము దేవుడిని అడుగుదుము.

తరువాయి భాగము 9వ పేజిలో

ECHO OF HIS CALL REACHING NATIONS SINCE 1969
1969 TO 2029

NEHEMIAH BIBLE COLLEGES,
Rush for admission! Chepauk & Santhoshapuram, Velachery Chennai.
Qualification : 10th Standard & above
Diploma in Theology & Bachelor of Theology
Medium : Tamil (Part Time)
Hindi (Residential) (Sponsorship Available)
Recognised by International Christian Leaders & Senior Pastors for the past 56 years
Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

## ప్రధాన కార్యాలయములోని మా పరిచర్యల కొరకు దయచేసి ప్రార్థించుము

1. ప్రార్థన కార్యక్రమము - 24 గంటలు
2. బైబిల్ కోర్- బైబిల్ కరస్పాండెన్స్ కోర్సులు - ఇంగ్లీషు, తమిళ్ మరియు హింది
3. ప్రతిధ్వనించు పిలుపు - మాస పత్రికలు
   ఇంగ్లీషు, తమిళ్, మళయాళమ్, తెలుగు, హింది, కన్నడ, మరాఠి, గుజరాతి, బెంగాలి, ఒడియా, నేపాలి, అస్సామీస్, పంజాబి, ఉర్దు, సిన్హల మరియు ఆఫ్రికన్
4. నెహెమ్యా బైబిల్ కళాశాలలు ( మూడు కేంద్రాలు) ( సాయంకాల మరియు రెసిడెన్షియల్)
5. వేదాంత కరస్పాండెన్స్ కోర్సులు - ఇంగ్లీషు మరియు తమిళము
6. Branch Churches: Santhoshapuram, Balaji Nagar & Velachery
7. సువార్త భాగస్వాములు (పాస్టర్ల నెట్‌వర్క్)
8. శిక్షణ కార్యక్రమములు
9. ప్రసారములు
10. సాహిత్యమును పంచుట మరియు దానిని కొనసాగించుట
11. సువార్త ముద్రణా యంత్రము - ప్రచురణలు
12. సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల - గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల
13. సండేస్కూల్స్ (చేపక్) : ఆదివారము ఉదయము 10 : 30 గంటలకు
   (వేలచేరి, బాలాజీనగర్ మరియు సంతోషపురము) : ఆదివారము మధ్యాహ్నము 3 : 00 గంటలకు
14. తెల్లవారుజామున కార్యక్రమము : ఆదివారము ఉదయము 5 : 30 గంటలకు
15. ప్రారంభ ప్రార్థన : ఆదివారము ఉదయము 8 గంటలకు
16. తమిళ్ కార్యక్రమము : ఆదివారము ఉదయము 8 : 30 గంటలకు
17. యౌవనుల మీటింగ్ : ఆదివారము ఉదయము 11 గంటలకు
18. సహవాస భోజనము : ఆదివారము మధ్యాహ్నము 1 గంటకు
19. హిందీ కార్యక్రమము : ఆదివారము సాయంకాలము 4 గంటలకు
20. తెలుగు కార్యక్రమము : ఆదివారము సాయంకాలము 5 గంటలకు
21. ఇంగ్లీషు మరియు హిందీ కార్యక్రమము : ఆదివారము సాయంకాలము 6 గంటలకు
22. అభిప్రాయ సమయము : ఆదివారము రాత్రి 7 : 30 గంటలకు
23. స్త్రీల ప్రార్థన : బుధవారము సాయంకాలము 5:30 గంటలకు
24. పురుషుల ప్రార్థన : శుక్రవారము సాయంకాలము 7 గంటలకు
25. శిష్యత్వపు సమావేశము : శనివారము సాయంకాలము 6 గంటలకు
26. గృహ కూడికలు : మంగళ మరియు గురువారము సాయంకాలము 6:30 గం.
27. ప్రత్యేక ప్రభువు బల్ల : ప్రతి నెలలో మొదటి ఆదివారము ఉదయము 6 గం.
28. పరిచారకుల పునఃసమీక్ష సమావేశము : మొదటి శనివారము సాయంకాలము 6:00 గంటలకు
29. తలిదండ్రుల ప్రార్థన : మొదటి ఆదివారము సాయంకాలము 4 గంటలకు
30. రాత్రి ప్రార్థన : రెండవ శుక్రవారము రాత్రి 9:30 గంటలకు
31. ఉపవాస ప్రార్థన : మూడవ శనివారము ఉదయము 9:30 గంటలకు
32. ప్రభువు బల్ల : రెండవ ఆదివారపు కార్యక్రమములు
33. యౌవనుల మరియు పిల్లల ప్రార్థన : ప్రతిరోజు రాత్రి 10 గంటలకు
34. ఉద్యోగస్థుల ధ్యానము : ప్రతిరోజు ఉదయము 9 గంటలకు
35. కార్యాలయము : ఉదయము 9 నుండి రాత్రి 9 వరకు (ఆదివారములు తప్ప)

## ప్రతిధ్వనించు పిలుపు యొక్క పోస్టల్ కోర్సులు

**భారతదేశములో ఉన్న అభ్యర్థులకు మాత్రమే**

### 1. బైబిల్ కోర్

నూతనక్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు పరిశుద్ధగ్రంథ సత్యములు అనే ప్రాథమిక సత్యములు అను దానిమీద మేము పోస్టల్ కోర్సును సమర్పించుచున్నాము. ఇంగ్లీషులో-57 పేజీలు, హింది-76 పేజీలు మరియు తమిళములో 96 పేజీలు కలవు. మీ కొరకు నూతన జీవము అనే బైబిల్ కలిగిన కోర్సు పుస్తకమును మీరు పొందుకుందురు. ఈ కోర్సు పూర్తయిన తరువాత, మీకు సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఖచ్చితమైన ఫీజు అంటు ఏమి లేదు. మీరు ఆశీర్వదించబడుదురు!

### 2. వేదాంత దూరవిద్య

అడ్వాన్స్‌డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సునకుగాను 1,000 రూపాయలు తీసుకొనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరఫరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుతుంది. దేవుడు మిమ్మల్ని ఆశీర్వదించునుగాక!

మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.

**The Chairman, Nehemiah Bible College,**
Echo of His Call, Post Box 2957
CHEPAUK, CHENNAI - 600 005.
Ph.: (044) 2852 8282, 2852 9293, 2854 7766,
Cell : 98410 71852, 95661 31858
E.mail : biblecor@yahoo.co.in

## ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ఉచితముగా పొందు ఒక మంచి అవకాశము

మీ స్నేహితులు మరియు బంధువుల చిరునామాలను మీరు మాకు పోస్టు, ఉత్తరము, ఈ- మెయిల్, వాట్సాప్ లేక ఫోన్ ద్వార పంపగలిగినట్లయితే, మేము వారికి ఉచితముగా ప్రతినెల ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికను పంపిస్తాము.

## పన్ను మినహాయింపు

పేద మరియు అనాధ పిల్లలకు ఉచిత విద్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. "ECHO OF HIS CALL EDUCATIONAL TRUST" అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.


| | | |
|---|---|---|
| **Account Name** | : | **ECHO OF HIS CALL EDUCATIONAL TRUST** |
| **Account Number** | : | **1023 2923 805** |
| **Bank Name** | : | **STATE BANK OF INDIA** |
| **Branch** | : | **TRIPLICANE, CHENNAI - 600 005** |
| **IFSC Code** | : | **SBIN 0000249** |
| **SWIFT Code** | : | **SBI NIN BB 455** |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి
# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)



## విమానము నాకు నేర్పించిన పాఠము!

పేరాసగలవాడు కలహమును రేపును యెహోవాయందు నమ్మకముంచువాడు వర్ధిల్లును- సామెతలు 28:25

1970వ సంవత్సరములో, నా స్నేహితుడు దయ్యముచేత బాధకు గురిఅవుచున్న ఒక పేద స్త్రీ కొరకు ప్రార్థించుటకు నజరేతు పేట అని పిలువబడిన ఒక చిన్న గ్రామమునకు తీసుకొనిపోయాడు. వైద్యులు బాగుచేయలేని అనేక వ్యాధులనుండి ఆమె బాధపడుచుండెను. అది సాయంకాలమైనందున, నేను అక్కడనే ఉండి రాత్రంతయు ఆమె కొరకు ప్రార్థించాను. దేవుడు కృపతో మన ప్రార్థనలను విని ఆమెను అద్భుతముగా స్వస్థపరచాడు.

మరునటి ఉదయము, నేను ఆ గ్రామమును విడిచి నేను కలిగియున్న కొంచెము డబ్బుతో బ్రేక్‌ఫాస్టును చేశాను. అప్పుడే తిరిగి వెళ్లుటకు నాకు బస్సుకు డబ్బులు లేవని నేను గ్రహించాను. నా పరిస్థితిని గురించి చింతించకుండ, నేను మోయుచున్న సువార్త కరపత్రికలను తీసుకొని మార్గమధ్యములో నడుచుకొంటు వెళ్లుచు వాటిని పంచుతుంటిని. కొంత సమయము తరువాత, ఆకలి మరియు అలసిపోవడము నాకు ఎక్కువైపోయాయి.

ఏది ఏమైనప్పటికి, పరిశుద్ధాత్మ నేరుగా గృహమునకు వెళ్లుటకు నాకు అనుమతిని ఇవ్వలేదు. బదులుగా, నన్ను పాస్టర్ అవేద్నిగో దగ్గరికి నడిపించినది, ఈయన తాంబరమునందు జీవ మార్గము అను తన సంఘము ద్వారా పేదల మధ్యలో సేవచేయుచుండెను. ఆ సమయములో, పాస్టర్ అవేద్నిగో, కీర్తిశేషులైన సహోదరులు ఇమ్మానుయేలు, చిదంబరమునందు జీవమార్గము ఏసిఏ సంఘము యొక్క పాస్టర్ థామస్, మరియు సహోదరులు. పోలీస్ చెల్లదురై (ప్రస్తుతము అమెరికాలో పేరుగాంచిన సేవకుడు) అను మొదలగువారందరు ఉపవాస ప్రార్థనను చేయుచుండిరి.

ప్రార్థన ముగించబడినప్పుడు, పాస్టర్ అవేద్నిగో యొక్క భార్య నేను ఆకలితో ఉన్నట్లుగా గుర్తించి నాకు భోజనము వడ్డించినది. సహోదరుడు పోలీసు చెల్లదురై, విమానాశ్రయములో తన విధికి నివేదికను సమర్పించు బిజీలో ఉన్నప్పటికి, తనతో పాటు రమ్మని ఆహ్వానించాడు. అతి సమీపమునుండి నాకు కొన్ని విమానములను లోపలికి వెళ్లి చూపిస్తానని అతడు నాతో చెప్పెను. నన్ను ప్రోత్సహించడమే అతని ఉద్దేశము- పరిచర్య భారముచేత నేను భారమును అనుభవించకుండ సంతోషమును మరియు ఒక క్రొత్త విషయమునకు సాక్షిగా ఉండునట్లు విశ్రాంతిపొందాలనేదే అతని ఉద్దేశము.

### మరమ్మత్తులో ఉన్న విమానము!

విమానాశ్రయములో, ప్రయాణికులు దిగుచున్న ఒక విమానమును నేను చూశాను ఏలయనగా అది ఒక సాంకేతిక చిక్కును కలిగియుండెను. కొన్ని నిమిషములలోనే, నిపుణులు పిలువబడ్డారు అందులోనికి మరియు వారు ఆ సమస్యను పరిష్కరించుటకు ప్రయత్నించారు, అయితే వారు దానిని బాగుచేయలేకపోయారు. వెంటనే, ఇతర స్థలములనుండి ఇంజనీర్లను అందులోనికి తీసుకొనివచ్చారు మరియు వారు ఎంతో ప్రయాసతో పనిచేశారు. వారు పట్టుదలతో దానిని మరమ్మత్తు చేయడము చూసి నేను ఆశ్చర్యమునకు గురియయ్యాను.

అదే సమయములో, వేచియున్న ప్రయాణికులు వారి ఓపికను కోల్పోయారు. మరమ్మత్తులో ఉన్న విమానములో మేము ప్రయాణము చేయమని వారు గట్టిగా అరచి దానిని గురించి అవమానకరముగా మాట్లాడారు.

మూడు దీర్ఘకాల గంటల తరువాత, ఇంజనీర్లు చివరకు విమానము ప్రయాణించునట్లుగా మరమ్మత్తు చేశారు. ప్రయాణికులు - యౌవన మరియు ముసలివారు - మండుచున్న సూర్యుని క్రింద వేచియున్నవారు, విమానములో ఎక్కడము ప్రారంభము చేశారు. నేను కూడ, వారి మధ్యలో నిలిచియుంటిని. ప్రయాణికులు నన్ను కూడ అందులో ప్రయాణించమని నన్ను కోరడము ద్వారా నేను ఆశ్చర్యమునకు గురియయ్యాను.

ఆ సమయములో, ఏవిధముగా విమానము కదలుచున్నదో గమనించమని పరిశుద్ధాత్ముడు నన్ను మృదువుగా నడిపించాడు. అదే విమానము ప్రయాణించుటకు ఒకసారి సరిగ్గాలేనిది ప్రయాణించడము నెమ్మదిగా ప్రారంభము చేసి తరువాత తన వేగమును రన్‌వేమీద పెంచినది. సెకండ్లలో, అది అపారమైన శక్తితో వేగవంతమైనది, పైకి లేచి ఆకాశములోనికి దూసుకెళ్లినది. కొన్ని గంటల ముందు గాలిలో ప్రయాణించు-టకు సామర్థ్యము లేని విమానము, అకస్మాత్తుగా దాని మార్గములో శక్తివంతముగా పైకిలేచి ప్రయాణించినది.

### మరియు దేవుడు నాతో మాట్లాడాడు!

నా కుమారుడవైన శ్యామ్, ఈరోజు నీవు విడిచిపెట్టబడినట్లుగా, ప్రక్కకు పెట్టబడినట్లుగా మరియు ఉపయోగములేని పాత్రగా పరిగణించబడవచ్చును. అయినప్పటికి, నీ గమ్యస్థానమును చేరుటకు, విశ్వాసపు దీర్ఘ ప్రయాణమును నీవు చేయవలసియున్నది. మరమ్మత్తులో ఉన్న విమానములాగా, నీవు కూడ తిరిగి బాగుచేయబడి అర్హునిగా ఉండగలవు.

నియమించబడిన సమయములో, నా సమయములో, నేను నిన్ను ఆశీర్వదిస్తాను. విమానము ఏవిధముగా అనేకులను తీసుకొని పోతుందో, నేను అనేకులకు నిన్ను ఆశీర్వాద పాత్రగా చేయుదును. భయపడకుము, నేను నీతో కూడ ఉన్నాను.

దాదాపు 20 కిలోమీటర్లు నడచిన తరువాత, నేను నా స్థలమునకు తిరిగి వచ్చాను. ఈ రోజు, ఆ కష్ట సమయములో ప్రభువు నాతో మాట్లాడిన మాటలు నెరవేర్చబడ్డాయని నేను సాక్ష్యమియ్యగలను.

ప్రియమైన స్నేహితులారా, పేదరికము, వ్యతిరేకత, లేక జీవిత భారములచేత మీరు కొన్నిసార్లు అలసిపోవుచున్నారా? భయపడకుము! ఈ విధముగా వ్రాయబడినది:

మీరు యెహోవాకు యాజకులనబడుదురు

- వారు మా దేవుని పరిచారకులని మనుష్యులు మిమ్మును గూర్చి చెప్పుదురు

జనముల ఐశ్వర్యమును మీరు అనుభవింతురు

వారి ప్రభావమును పొంది అతిశయింతురు. - యెషయా 61:6.

*************

6వ పేజీ తరువాయి భాగము...

ఇది ఎందుకు నాకు సంభవించుచున్నది?

విత్తనములు విత్తుట తప్ప యజమానుడు ఏమియు చేయలేదని వారు గ్రహించారు. మనకు ఉత్తమమైనది ఏదో దానిని దేవుడు చేయువాడై యున్నాడు. ఆ విధముగా భావన కలుగకపోయినప్పటికీ, ఆయన మనకు పరలోకమునుండి బహుమానములు అనుగ్రహించును:

శ్రేష్ఠమైన ప్రతి యీవియు సంపూర్ణమైన ప్రతి వరమును, పరసంబంధమైనదై, జ్యోతిర్మయుడగు తండ్రియొద్దనుండి వచ్చును, ఆయనయందు ఏ చంచలత్వమైనను గమనాగమనములవలన కలుగు ఏ ఛాయయైనను లేదు. - యాకోబు 1:17.

యజమాని యొక్క సమాధానము చాలా సులువైనది: వాటిని పెరగనిమ్ము.



*The reply of the owner*
*- "Let them grow"*

కొన్నిసార్లు, దేవునికి ఇష్టముగా జీవించనివారు ఆయనను వారి పూర్ణహృదయముతో, మనస్సుతో మరియు ఆత్మతో సేవించుచున్నవారికంటే ఎక్కువగా ఆశీర్వదించబడుచున్నారని మనకు ఆశ్చర్యము కలుగుచున్నది. దేవుని బిడ్డగా నేనెందుకు బాధపడుచున్నాను, ఇతరులు అనీతిమంతులుగా జీవించుచున్నప్పటికి వారి జీవితములలో ఆనందించుచున్నట్లుగా ఎందుకు కనిపిస్తుంది? సమాధానము ఏమనగా: వారిని కలిసి జీవించనిమ్ము.

దేవుడు కనికరముగలవాడు. ఆయన కృప మన ఊహకు మించినది. ఆయన మారుమనస్సు పొందుటకు ప్రజలకు సమయమును మరియు అవకాశమును అనుగ్రహిస్తాడు. నీతిమంతులమీదను మరియు అనీతిమంతులమీదను తన సూర్యుని దేవుడు ఉదయింపజేస్తాడు. అయితే ఒకరోజు, ప్రతిది వెలుగులోనికి తీసుకొని రాబడుతుంది- కోతకాల సమయములో

## 6. కోతకాలసమయములో!

గోధుమల మధ్యలోనుండి గురుగులను పెరికి వేయాలని దాసులు కోరుకొన్నప్పుడు, యజమానుడు వద్దని చెప్పాడు. రెండు కలసి పెరుగుచున్నప్పుడు, స్పష్టమైన తేడా కనిపించదు. అయినప్పటికి మనము ఖచ్చితముగా జ్ఞాపకము ఉంచుకోవలసినదేమనగా. గోధుమలు మరయు గురుగులు రెండు కూడ కోతకాలమునకు రావాలి- తీర్పు దినము. అప్పుడు వ్యత్యాసము కనిపిస్తుంది, మనము దేవుని న్యాయతీర్పు సింహాసనముయెదుట నిలువబడినప్పుడు.

యజమానుడు ప్రకటించినదేమనగా:

కోతకాలమువరకు రెంటినికలిసి యెదుగనియ్యుడి, కోతకాలమందు గురుగులను ముందుగాకూర్చి వాటిని కాల్చివేయుటకు కట్టలు కట్టి, గోధుమలను నా కొట్టులో చేర్చి పెట్టుడని కోతగాండ్రతో చెప్పుదునననెను - మత్తయి 13:30.

కాబట్టి, మనము ఈరోజు ఖచ్చితముగా అడుగవలసిన ప్రశ్న ఏమిటనగా: మనము ఏ కట్టకు లేక గుంపునకు చెందినవారము?

నిత్యనాశనమునకు నిర్ణయించబడిన కట్టకు లేక గుంపునకు మనలో ఎవరు వెళ్లకూడదని దేవుడు మనలను ఎంతగానో ప్రేమించుచున్నాడు - నిత్యనాశనములో అగ్ని, ఏడ్పును మరియు పండ్లుకొరుకుటయు ఉండును - మత్తయి 13:42. అందుకోసమే యేసుక్రీస్తు ఈ లోకములోనికి వచ్చాడు. మన పాపములను, శాపములను, రోగములను, నిరీక్షణ లేని స్థితులను, శూన్య స్థితిని భరించుటకు ఆయన కలువరి సిలువలో మనకొరకు చనిపోయాడు. ఆయన మరణమును రుచిచూచాడు. మరణము ఆయనను బంధించియుంచలేదు గనుక ఆయన మూడవ దినమున తిరిగి లేచాడు, జయించువాని కంటే ఎక్కువని తనను తాను ఋజువు పరచుకున్నాడు.

తాను వాగ్దానము చేసిన విధముగా, ఆయన త్వరలో వస్తాడు - లోకమునకు తీర్పు తీర్చుటానికి రాజులరాజుగా వస్తాడు. నిత్యనాశనమును తప్పించుకొనుటకు ఒకే ఒక మార్గము ఏమనగా యేసుక్రీస్తును మన రక్షకునిగా అంగీకరించుట. మన జీవితములలో ఆయనను ప్రభువుగా ప్రకటించుట, మరియు ఆయనకు చెంది ఉండుట. అది మాత్రమే దానినుండి బయటకు వచ్చుటకు మార్గము.

బైబిల్ సెలవిచ్చునదేమనగా:

నీతిమంతులు తమ తండ్రి రాజ్యములో సూర్యునివలె తేజరిల్లుదురు. చెవులుగలవాడు వినునుగాక. - మత్తయి 13:43.

దేవుడు తన కొరకు మనము ప్రకాశించాలని కోరుకొనుచున్నాడు.

నిజమైన ప్రశ్న ఏదనగా: ఆయన కొరకు ప్రకాశించుటకు మనము ఇష్టపడుచున్నామా? మనము గోధుమలమా లేక గురుగులమా? మనము మేల్కొనియున్నామా లేక నిద్రించుచున్నామా?

***********


గమనిక

మా మొబైల్ నంబర్లను మీ మొబైల్ నందు సేవ్ చేసుకొనుము (+91) 98410 71858, (+91) 98412 71858

- సంపాదకుడు

"Egmore RMS Patrika Channel" RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/24-26 WPP.No.TN/PMG(CCR)/WPP-217/24-26

## Echo of His Call

**యూట్యూబ్**

దయచేసి సబ్‌స్క్రైబ్ చేయుము

మీకు సమయము దొరికినప్పుడు మా ప్రతిధ్వనించుపిలుపు యూట్యూబ్ చానల్‌ను చూచి సబ్‌స్క్రైబ్ చేయుము.

కృతజ్ఞతలు

\- సంపాదకుడు.

## OUR BANK DETAILS:

### *1. Bank : State Bank of India*

Branch : **Triplicane, Chennai-5**
Name : **S. Sam Selva Raj**
A/C No. : **1023 2934 679**
IFSC : **SBIN 00 00 249**
SWIFT CODE : **SBI NIN BB 455**

### *2. Bank : ICICI Bank*

Branch : **Anna Salai, Chennai-6**
Name : **Echo of His Call**
A/C No. : **6038 0502 2319**
IFSC : **ICIC 000 6038**

### *3. Bank : State Bank of India*

**(This Account is for Tax Exemption for Indians only )**

Branch : **Triplicane, Chennai-5**
Name : **Echo of His Call Educational Trust**
A/C No. : **1023 2923 805**
IFSC : **SBIN 00 00 249**

**Google Pay: 98410 71858**
**PayPal : SAM SELVA RAJ**
*****
E.mail : sam@echoofhiscall.org

## ప్రతిధ్వనించు పిలుపు

**16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.**

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-     జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్ము నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :
**ECHO OF HIS CALL**
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.org

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

**Regd. with the RNI under No . 63655/95**
**Licenced to post without pre-payment**
**Postal Regn. No. TN/CH (C) /193/24-26**
**Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/24-26**
**Date of Publication: First week of every month**
**Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS Patrika Channel"**
on 6th NOVEMBER, 2025
**If un-delivered please return to:**
**ECHO OF HIS CALL (TELUGU)**
**P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.**
**Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766**

*JESUS LOVES YOU!*

To

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by **S. Sam Selva Raj** at **Echo of His Call Printers,** New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**